## చింతపల్లిలో సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్

**చింతపల్లి, పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**మండల కేంద్రమైన చింతపల్లిలో సోమవారం సిఆర్పిఎఫ్ బీ/234 పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ వరకు పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ డి. వినీత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండగలరని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఆమె మార్గదర్శకత్వంలో అధికారులు, సిబ్బంది స్వయంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.



సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో సానుకూల స్పందన రేపింది. పర్యావరణం, ఆరోగ్యం కాపాడుకోవడంలో పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియజేసే విధంగా ఈ స్వచ్ఛభారత్ అభియాన్ కొనసాగిందని అధికారులు పేర్కొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట



మంత్రి సత్యకుమార్ యాదవ్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి/ మాడుగుల, సెప్టెంబర్ 1:**రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన వి. మాడుగులలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎంపీ నిధుల ద్వారా మంజూరైన రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న డిగ్రీ కళాశాల భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 5.30 కోట్ల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొత్త భవనాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం, విద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నాణ్యమైన సేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలను విస్తృతంగా కల్పిస్తున్నట్లు తెలిపారు.

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ఆసుపత్రికి రూ. 32 లక్షల విలువైన అంబులెన్స్ మంజూరు చేస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పారాజు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనాల్లో డీజే సౌండ్ నిషేధం

### నిర్వాహకులకు నోటీసులు జారీ.

### ఎస్ ఐ వెంకటేశ్వరరావు.

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 1:**వినాయకవిగ్రహాలనిమజ్జనాల్లో డి జే సౌండ్లు అశ్లీలనృత్యాలకు అనుమతు లు లేవని, చింతపల్లి సబ్ ఇన్స్ పెక్టర్ .వి వెంకటేశ్వరరావు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, జిల్లా సబ్- డివిజన్ ఉన్నతాధికారుల ఆదేశాలు, చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు సూచనల మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వినాయ క విగ్రహాల మండపాల నిర్వా హకులకు నిమజ్జనం చేసే సమయంలో డి. జె. శబ్దాలకు (డి జె సౌండ్స్) అశ్లీల నృత్యా లకు ఎటువంటి అనుమతులు లేవని, మండపాల నిర్వా హకులకు ఈ సందర్భంగా నోటీసులు ద్వారా తెలియజే శారు. ఈ మేరకు వినాయక విగ్రహాల ఏర్పాటు చేసిన నిర్వాహకులు, ఈ విషయా లను గమనించాలని ఆ నోటీసులలో తెలియజేశారు. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఎవరైనా పోలీస్ శాఖ నిబంధనలను ఉల్లంఘిం చిన ఎడల, సంబంధిత నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**విజయనగరం, క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**గోవా రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి జిల్లాకు వచ్చిన పూసపాటి అశోక్ గజపతిరాజును జిల్లా ఎస్పీ వకుల్ జింద ల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అశోక్ బంగ్లాలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ వకుల్ జిందల్, గవర్నర్‌కు పూలమొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## గుత్తుల పుట్టు మండలం సాధించడమే లక్ష్యం...

# మండల సాధన కమిటీ..




**పాడేరు,పెన్ పవర్, సెప్టెంబరు 1:** గుత్తుల పుట్టు మండలం సాధించడమే లక్ష్యం గా మండల సాధన కమిటీ పోరాటం చేస్తుందని అందులో భాగంగా నేడు స్థానిక మోదకొండమ్మ ఆలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇచ్చామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడేరు హుకుంపేట పెదబయలు మండలాలలో గల 16 పంచాయితీలు ప్రజల ఆకాంక్ష మేరకు అనుకూలమైన ప్రాంతంగా గుత్తుల పుట్టు ను ఎంచుకోవడం జరిగిందని గుత్తుల పుట్టు మండలం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఏడేళ్లుగా గుత్తులపుట్టు మండలం కావాలని కోరుతున్నామని అన్నారు. గుత్తుల పుట్టు మండలం ఈ 16 పంచాయితీలకు అనుకూల ప్రాంతమని వ్యాపారానికి వారపు సంత ఉందని రాకపోకలకు అనువైన ప్రాంతమని అన్నారు. తమ గ్రామాలకు మౌలిక సదుపాయాలు వసతులు కల్పించేందుకు అధికారులకు కూడా అనుకూల ప్రాంతంగా తాము ఎంచుకున్నామని ఇప్పటివరకు వాగులు, వంకలు దాటుతూ మండల కేంద్రానికి వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చిన తరుణంలో తమకు ఈ మండలాన్ని కేటాయించి తమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. మోదకొండమ్మ అమ్మవారి ఆలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్లో గుత్తుల పుట్టు మండల ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పుట్టు సాధన సమితి అధ్యక్షులు వంతల సూరిబాబు, ప్రధాన కార్యదర్శి వంగూరు బాపూజీ, సహాయ కార్యదర్శి అంగనైని ఆనంద్, తాంగుల మహేశ్వరరావు, ఫల్టాసింగి. సూర్యారావు,పాంగి చంద్రారావు సింహాచలం పాంగి నాగేష్, మినుముల గోపాల పాత్రుడు, సూరిబాబు బంగారు పడాల్, పలాసి అప్పలమ్మ (వార్డు నెంబర్ ) గడువు కొండమ్మ మరియు 16 పంచాయతీల గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో క్రీడలకు ప్రాధాన్యం - జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి





**అనకాపల్లి, పెన్ పవర్ సెప్టెంబర్ 1:**జిల్లాలో క్రీడలను విస్తృతంగా ప్రోత్సహించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా క్రీడా అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ ఉన్న యువతకు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశముందని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలలోనూ సమానంగా రాణించాలని యువతను ప్రోత్సహించాలన్నారు.

**క్రీడా మైదానాలు- స్విమ్మింగ్ పూల్ ప్రతిపాదనలు:**

జిల్లాలోని 24 మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని ఆమె కమిటీ సభ్యులకు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో పికెల్ బాల్ కోర్టు ఏర్పాటు కోసం స్థలాన్ని గుర్తించి నివేదిక సమర్పించాలని ఏపీ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్‌కు సూచించారు. అలాగే నర్సీపట్నం, అనకాపల్లి మున్సిపాలిటీ పరిధిలో భూమిని సేకరించి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో స్విమ్మింగ్ పూల్ ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు.

**వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో కోర్టులు**

ఇప్పటికే జిల్లాలో గుర్తించిన 16 మండల కేంద్రాల్లో 12 మండలాలకు 25 సెంట్ల చొప్పున భూమిని సేకరించామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వీటిని పరిశీలించి వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖో-ఖో కోర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని జెడ్పీ సిఇఒ నారాయణమూర్తిని ఆదేశించారు. యలమంచిలి, నర్సీపట్నం, అనకాపల్లి మున్సిపాలిటీల్లో బ్యాడ్మింటన్ కోర్టుల ఏర్పాటు కోసం కమిషనర్లు క్షేత్ర స్థాయి పర్యటన చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎల్. వెంకట రమణ, జెడ్పీ సిఇఒ నారాయణమూర్తి, డిపిఒ సందీప్, డిఇఒ జి. అప్పారావు నాయుడు, గ్రామ-వార్డు సచివాలయాల అధికారి మంజుల వాణి, డ్వామా పీడీ పూర్ణిమా దేవి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహ, మున్సిపల్ కమిషనర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా ఇమ్మానుయేలుకు అదనపు బాధ్యతలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి ఎంపీడీవో వై. ఉమా మహేశ్వర రావు ఆదివారం సాయంత్రం తన పదవీ విరమణ వలన విధుల నుండి విడుదలయ్యారు.దీంతో జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు కార్యాలయ పరిపాలనాధికారి ఇమ్మానుయేలు సోమవారం ఉదయం నుంచి ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు.ఇమ్మానుయేలు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ సుభద్ర, గాలికొండ సర్పంచ్ బుజ్జిబాబు, కో ఆప్షన్ సభ్యులు దావూద్, వైసిపి నాయకులు అరుణ్ కుమార్, కృప, బాబి, బోయిన వెంకట్ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కొత్త ఎంపీడీవోకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ద

## పాడేరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, - డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం





**పాడేరు,పెన్ పవర్,సెప్టెంబర్1:**గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పాడేరులో ఈగిల్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం కళాశాల సేమినార్ హాల్లో నిర్వహించారు.

విజయవాడ నుండి రాష్ట్ర ఈగిల్ క్లబ్ ఇన్స్ట్రక్టర్ శ్రీ శివశంకర్ నాయక్ , సి.ఐ. ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం దుష్ప్రభావాలు వివరించి, సమాజంలో ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అందరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి అవగాహనను వ్యాప్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా. వి. రమేష్ బాబు, మత్తు పదార్థాలు మన ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మన కుటుంబాన్ని, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయి. ఒకసారి అలవాటు పడితే చదువు, ఉద్యోగం, భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయిని నొక్కి చెప్పారు.

కళాశాల ఈగిల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.గణేష్ మన దేశానికి మీరు అందరూ ఒక వెలుగైన భవిష్యత్తు కావాలి. మీరు మంచి పౌరులుగా ఎదగాలని, సమాజాన్ని డ్రగ్ల ప్రమాదం నుంచి కాపాడే సైనికులుగా మారాలని సూచించారు

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఈగిల్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. సమావేశం చివరగా మత్తు పదార్థాలను వ్యతిరేకించే ప్రతిజ్ఞ చేయించారు.

## ఎంపీడీవో ఇమ్మానుయేల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేతలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) విధులు నిర్వహించిన వై ఉమామహేశ్వరరావు పదవి విరమణ పొందిన నేపథ్యంలో, ఆయన స్థానంలో స్థానిక ఏవో ఇమ్మానుయేల్ అదనపు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, దామనపల్లి సర్పంచ్ కె. రామకృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జీకే వీధి పంచాయతీ ఉప సర్పంచ్ రాంబాబు,వార్డ్ మెంబర్ ఆంజనేయులు, వైఎస్ఆర్సీపీ నాయకులు బోయిన వెంకట్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందించారు.దుస్సాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "నూతన ఎంపీడీవో ఇమ్మానుయేల్ "మండలంలోని అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ, జీకే వీధి అభివృద్ధికి నిష్టతో పనిచేయాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.

# మాతా శిశు మరణాల నివారణ పై దృష్టి సారించాలి

- పౌష్టిక ఆహారాన్ని అందించాలి
- నాణ్యత కలిగిన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో సరఫరా చెయ్యాలి
- జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ




**పాడేరు, పెన్ పవర్,సెప్టెంబర్ 01:** మాతా శిశు మరణాల నివారణ పై దృష్టి సారించాలి, పౌష్టిక ఆహారాన్ని అందించాలి, నాణ్యత కలిగిన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో సరఫరా చెయ్యాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు.

సోమవారం జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) పాడేరు ప్రాజెక్ట్ అధికారి వారి చాంబర్లో జరిగిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా జిల్లా ఎస్.ఎన్.పి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీలకు అందజేస్తున్న ఆహార నిల్వలపై ఆరా తీశారు. పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అంగన్వాడి కేంద్రములకు సరఫరా అవుతుంది లేనిది అనే విషయం పైన జాయింట్ కలెక్టర్ సమీక్షించి, అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా సరఫరా చేసే వస్తువుల నాణ్యత పాటించాలని, సకాలంలో సరఫరా చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో మాతృమరణాలు మరియు శిశు మరణాలు నివారణ పై తగుచర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ అధికారులను సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ మరియు ఐసిడిఎస్ సిబ్బంది సంయుక్తంగా గ్రామ ఆరోగ్య పోషకాహారదినము (విహెచ్ఎన్డి) నిర్వహించాలన్నారు. జిల్లాలోగల 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో మినీ ఎన్ఆర్సి లు ఏర్పాటు చేయవలిసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సూచించారు. ఇకపై ప్రతినెల జిల్లా %వా.చీ్రా% కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. విశ్వేశ్వరరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, పౌరసరఫరాల ఉప తాసిల్దార్, ఆంధ్రప్రదేశ్ డైరీ మేనేజర్, ఎగ్స్, న్యూట్రికిట్స్, మిల్క్ సప్లై చేసే గుత్తేదారులు, జిల్లాలో లోగల అందరూ సి.డి.పి.ఓలు హాజరైనారు.

## అల్లూరి జిల్లా..పెన్షన్ల పంపిణీలో అగ్రగామి



- ఫలిస్తున్న కలెక్టర్ కృషి

**పాడేరు,పెన్ పవర్, సెప్టెంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీలో మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. ప్రత్యేకంగా మారేడుమిల్లి మండలం వరుసగా 12వ నెల కూడా శాతం 95 కంటే ఎక్కువ పంపిణీ చేసి రాష్ట్రంలో మొదటి స్థానం దక్కించుకుంది.

సెప్టెంబర్ నెలలో జిల్లాలో మొత్తం 1,22,876 పెన్షన్లు విడుదల కాగా, అందులో 1,06,325 మంది లబ్ధిదారులకు పంపిణీ పూర్తయింది. ఈ మేరకు పంపిణీ శాతం 86.53గా నమోదై రాష్ట్ర సగటు కంటే ఎక్కువగా నిలిచిందని ఎంపీడీఓ మారేడుమిల్లి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

జిల్లాలో రాంపచోడవరం, భద్రాచలం, చింతపల్లి, హుకుంపేట, అరకు వ్యాలీ వంటి మండలాలు కూడా 90 శాతం దాకా పంపిణీ పూర్తి చేయడం విశేషం.

మండలాల వారీగా మారేడుమిల్లి 95.44 శాతం, రాంపచోడవరం 91.52 శాతం, సాధించి విజయవంతంగా లబ్ధిదారుల గృహాలకే పెన్షన్లు చేరవేయడం అధికార యంత్రాంగం కృషికి నిదర్శనం.

పల్లె పల్లెకు పెన్షన్ అందించడమే లక్ష్యం అంటూ అధికారులు తెలిపి, భవిష్యత్తులో కూడా ఇదే తీరులో పెన్షన్ పంపిణీ కొనసాగుతుందని హామీ ఇచ్చారు..

## మూడు బంగారు పతకాలతో మువ్వన్నెల జెండా ఎగురవేసిన చైత్ర దీపిక

**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 1)** :ఆస్ట్రేలియాలోని మౌంట్ వారెన్ వేదికగా గత నెల ఆగస్టు 28 నుండి 31 వరకు జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ (వరల్డ్ స్కేట్ ఓషేనియా) అంతర్జాతీయ పోటీల్లో, నర్సీపట్నం వాస్తవ్యులు స్వర్గీయ పెదిరెడ్ల కృష్ణబ్బాయి మనవరాలు, భారతీయ స్కేటింగ్ క్రీడాకారిణి చైత్ర దీపిక అద్భుత ప్రదర్శనతో దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన చైత్రదీపిక, పెయిర్ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకం, ఇన్లైన్ విభాగంలో బంగారు పతకం, కపుల్ డాన్స్ విభాగంలో బంగారు పతకం సాధించి, మొత్తం మూడు బంగారు పతకాలతో దేశ జెండాను అంతర్జాతీయ వేదికపై ఎగురవేసింది. పలు దేశాల క్రీడాకారులతో సమానంగా పోటీపడుతూ, తన ప్రతిభతో భారత్కు మరోసారి ఖ్యాతిని తెచ్చిపెట్టింది.

**50 పతకాల మైలురాయి, యువతకు ఆదర్శం**

ఈ విజయాలతో కలిపి చైత్రదీపిక సాధించిన పతకాల సంఖ్య 50కు చేరింది. ఇది కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా, స్కేటింగ్ రంగంలో కొత్త తరం క్రీడాకారులకు ప్రేరణనిచ్చే మైలురాయిగా నిలిచింది. తన అచంచలమైన కృషి, పట్టుదలతో చైత్రదీపిక, దేశానికి మాత్రమే కాక తెలుగు రాష్ట్రాలకు, నర్సీపట్నం ప్రాంతానికి ప్రత్యేక గౌరవం తీసుకువచ్చింది. చైత్రదీపిక విజయంపై ఆస్ట్రేలియా తెలుగు సంఘం అధ్యక్షుడు దీపక్ ఎల్లాప్రగడ ఆనందం వ్యక్తం చేశారు. "ఆమె విజయయాత్రలో మేము సహకరించగలగడం గర్వంగా భావిస్తున్నాం. భారతీయ క్రీడాకారిణి ఈ స్థాయి పతకాలు సాధించడం అంతర్జాతీయ వేదికపై తెలుగు సమాజానికి గౌరవకారణం" అని పేర్కొన్నారు. అలాగే భారత జట్టు రోలర్ స్కేటింగ్ కోచ్ పి. సత్యనారాయణ మరియు అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామాకు ప్రత్యేక అభినందనలు వెల్లువెత్తాయి. కుటుంబ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు అందరూ చైత్రదీపిక సాధనపై హర్షం వ్యక్తం చేశారు. 2025 పసిఫిక్ కప్లో అత్యధిక పతకాలు భారత్ ఖాతాలో చేరేలా చేసిన చైత్రదీపిక ప్రదర్శన, అంతర్జాతీయ వేదికపై భారత స్కేటింగ్ స్థాయిని మరోసారి చాటిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆశావహ క్రీడాకారులకు ఆమె విజయగాథ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.




## కూటమి ప్రభుత్వంతోనే పింఛనుదారులకు ఆర్థిక భరోసా



ఎమ్మెల్యే వేగుళ్ళ

**మండపేట. పెన్ పవర్.సెప్టెంబర్ 1:**రాష్ట్రంలో పింఛనుదారులకు ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణంలోని 20వ వార్డులో లబ్ధిదారులకు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డయాలసిస్తో బాధపడుతున్న ఒక రోగికి రూ.10 వేల పింఛన్ మంజూరు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల వారికి భరోసా కల్పించారని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని మేలును కూటమి ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ కాళ్ళకూరి స్వరాజ్య భవాని శ్రీనివాస్, శెట్టి రవి, గండి నాగేశ్వరరావు, తాత నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 6 నుండి ఆధారిత స్మార్ట్ కార్డులు పంపిణీ -డిఆర్ఓ మాధవి



**అమలాపురం .పెన్ పవర్ సెప్టెంబర్ 1:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రేషన్ అక్రమాలకు చెక్ పెడుతూ అత్యంత పారదర్శకంగా పంపిణీ చేసేలా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులను రూపొందించిందని వీటిని ఈ నెల 6 వ తేదీ నుండి ప్రజా ప్రతినిధుల సమక్షంలో లాంఛనంగా పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ కొత్త మాధవి పౌరసరఫరాల సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందించే దిశగా కీప్ పెర్ఫార్మన్స్ ఇండికేటర్ అన్నింటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించిందని ఆ దిశగా ప్రతి శాఖ తమ తమ కార్యాలయ రికార్డుల ను అప్లోడ్ చేయాలని దీనికి సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక లాగిన్ ఇవ్వడం జరిగిందని కావున ప్రతి శాఖ ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అత్యంత పారదర్శకంగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులు పంపిణీకి ఈ నెల 6 నుండి సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో ఆశించిన పురోగతిని తీసుకుని రావాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ ప్రోసెసింగ్ యూనిట్‌ను చింతపల్లిలో ఏర్పాటు చేయాలి

● కాఫీ మార్క్స్ డైరెక్టర్ అడపా విష్ణుమూర్తి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 1:**గిరిజన రైతుల ప్రధాన ఆదాయ వనరు అయిన కాఫీ పంట ప్రాసెసింగ్ కోసం గత ప్రభుత్వ హయాంలో చింతపల్లిని కేంద్రంగా ఏర్పాటు చేయనున్న కాఫీ ప్రోసెసింగ్ యూనిట్‌ను ప్రస్తుత ప్రభుత్వం నర్సీపట్నం మండలంలోని చెట్టిపాలెంకు తరలించడంపై గిరిజన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి కాఫీ మార్క్స్ డైరెక్టర్ అడపా విష్ణుమూర్తి మాట్లాడుతూ, "ఈ యూనిట్‌ను గిరిజన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని ఎప్పటి నుండో ఉద్యమం సాగుతోంది. గత ప్రభుత్వం 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి, అప్పటి ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా డౌనూరు వద్ద భూమిని కేటాయించి శంకుస్థాపన కూడా జరిగింది. కానీ ప్రభుత్వం మారిన తరువాత 2025 ఆగస్టు 9న నర్సీపట్నంలో యూనిట్‌ను ప్రకటించటం బాధాకరం," అని పేర్కొన్నారు.తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన మైదాన ప్రాంతానికి తరలించి యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెబుతుండటం గిరిజన రైతులను మోసగించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. "జీసీసీ (గిరిజన సహకార సంస్థ) 5.5% తేమ శాతం ఉన్న కాఫీ మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తోంది. రైతులు ఇంటి వద్దే ఆరబెట్టిన కాఫీని అమ్ముతున్నారు. ప్రత్యేకంగా జీసీసీ కోసం ఆరబెట్టాల్సిన అవసరం లేదు," అని అన్నారు.అంతేకాక, గతంలో ప్రారంభించిన 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల చింతపల్లి డైలీ ఫారంల వద్ద ఉన్న గోడౌన్, గూడెం కొత్త వీధి, జి మాడుగుల ప్రాంతాల్లోగల ఎకో పల్పింగ్ యూనిట్లు సగం వరకు నిర్మాణం పూర్తయిన వుండగా, వాటిని పూర్తిచేసి రైతుల కోసం అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరంలో జీసీసీ సంస్థ తక్కువ ప్రాంతాల నుంచి మాత్రమే ఆర్గానిక్ కాఫీని 330 రూపాయలకు కొనుగోలు చేసి, మిగతా గిరిజన రైతుల వద్ద కేవలం రూ.250కే తీసుకున్నదని చెప్పారు. ఇదే కాఫీ అయినప్పటికీ ధరలో ఈ తేడా అన్యాయం అని అన్నారు. "గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటయ్యే ప్రాసెసింగ్ యూనిట్లు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను చింతపల్లిలోనే కొనసాగించాలని, ఇప్పటికే మంజూరైన నిధుల ద్వారా పూర్తిచేయాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి," అని అడపా విష్ణుమూర్తి గారు విజ్ఞప్తి చేశారు.

# 2014-19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పు డు 100 ఎకరాలు గుర్తించామని

● మహిళ ఎస్.ఈ.జెడ్.కు భూమిని గుర్తించండి
● ఏపీఐఐసీ అధికారులను ఆదేశించిన గంటా



**భీమిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 01 :**మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ.జెడ్) కోసం భీమిలి నియోజకవర్గంలో 50 ఎకరాల భూమిని గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ అధికారుల తో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. కావాలని మహిళా పారి శ్రామికవేత్తలు ఎప్పటినుంచో కోరుతున్నారన్నారు. 2014–19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పు డు 100 ఎకరాలు గుర్తించామని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఓజోన్ వ్యాలీ, బావి కొండ ప్రాంతాల్లో 25 ఎకరాల నుంచి 50 ఎకరా లు అందుబాటులో ఉన్నాయని ఏపీఐఐసీ అధికారులు గంటాకు తెలియజేశారు. కణమాం లో ఎస్.ఈ.జెడ్.కు అవసరమైన భూమి అందు బాటులో ఉందన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు కాబోతున్న ఐటీ కంపెనీలకు ఇచ్చిన భూముల సమాచారాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. భీమి లి నియోజకవర్గంలో ఏపీఐఐసీ సేకరించిన, సేకరిస్తున్న భూముల గురించి తెలిపారు. ప్రభు త్వ విధానాల మేరకు ఐటీ, ఇతర పరిశ్రమల అవసరాలకు భూములను సేకరించి సిద్ధంగా ఉంచాలని గంటా శ్రీనివాసరావు సూచించారు. జోనల్ మేనేజర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్మా చిక్కుల పంపిణీ లో ప్రోటోకాల్ పాటించాలి:

● వైసిపి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ డిమాండ్




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జరుగుతున్న రాజ్మా చిక్కుల పంపిణీపై అధికారుల ప్రవర్తనలో ప్రోటోకాల్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మీడియాతో మాట్లాడిన ఆయన, "రాజ్మా చిక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నాయకుల సమక్షంలోనే చేయాలన్న విధంగా చెప్పడం సరికాదు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం.గ్రామ స్థాయి నుండి వైసీపీ క్యాడర్ బలంగా ఉంది. మా పార్టీకి పనిచేస్తున్న ఎన్నో స్థాయిల నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని కూటమి నాయకులు గమనించాలి," అని స్పష్టం చేశారు. అధికారులు ప్రోటోకాల్ ను పాటించకపోతే, జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రజల చేత ఎన్నికైన ఎంపి,ఎమ్మెల్యే, ఎంపీపీ,జడ్పీటీసీ,సర్పంచ్, ఎంపీటీసీ,వార్డ్ మెంబెర్స్, సమక్షంలో పంపిణీ జరగాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# "అయ్యప్పస్వామి"ఆలయ నిర్మాణానికి ప్రసాద్ భరోసా

## ఆలయ నిర్మాణ విషయమై ప్రసాద్ ని కలిసిన అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్1:** మల్లెపూల చదును ప్రాంతంలో చేపట్టనున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తానని జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ భరోసా ఇచ్చారు. మండల కేంద్రం కొయ్యూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో గల ప్రాచీనమైన మల్లెపూల చదును ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు సంకల్పించారు. దీనితో ఆలయ నిర్మాణానికి సలహా సూచనలతో పాటు పెద్దల సహాయ సహకారాలు కోరుతూ విషయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్, మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజుల దృష్టికి తీసుకు వెళ్తూ ఆలయ నిర్మాణ వివరాలను వారికి వివరించేందుకు సభ్యులంతా మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా సేవా సంఘం సభ్యులు ఆలయ నిర్మాణ ప్రణాళికలను వివరిస్తూ ఎంతో ప్రాచుర్యం గల అటవీ ప్రాంతంలో ఉన్న మల్లెపూల చదును ప్రాంతం కేరళ శబరిమల గిరుల వాతావరణాన్ని పోలి ఉండడంతో ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఆలయ గర్భగుడి, మండపం, గోపురం, అన్న ప్రసాద భవనం వంటి వివిధ సౌకర్యాలతో నిర్మించబోయే ఆలయానికి సుమారు రెండున్నర కోట్ల మేర అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే నిర్మించబోయే ఆలయానికి చేరుకునేందుకు వీలుగా సుమారు మూడు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం గుండా రహదారి నిర్మాణం విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలు త్రాగునీరు వంటి ప్రధాన అంశాలపై వారితో చర్చించారు. ఆలయ నిర్మాణ విషయమై స్పందించిన ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ యోచన అభినందనీయమన్నారు. ఈ విషయమై తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందించడంతోపాటు రహదారి నిర్మాణం విద్యుత్ సదుపాయం తదితర విషయాల ఆవశ్యకతను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# పాలనా సంస్కరణలకు ఆధ్యుడు చంద్రన్న

టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర



**అరకులోయ పెన్ పవర్ 1** :ఆంధ్రప్రదేశ్ లో పాలన సంస్కరణలకు ఆధ్యుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని తెలుగువారికి ఐటిని పరిచయం చేసిన మేధావని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటికీ 30 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు నాయుడు పాలనలో తెచ్చిన సంస్కరణలపై ఆయన సోమవారం అరకులో విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చారని ఈరోజు దాన్ని పి4గా అమలు చేస్తున్నారన్నారు. ప్రజా చైతన్యంతో రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బాలిక విద్యకు అధిక ప్రాధాన్యమిస్తూ మహిళలకు దీపం పథకం అమలు చేసిన తొలి వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనలు అమలు చేశారని బీసీలకు మహిళలకు స్థానిక సంస్థలు రిజర్వేషన్లు కల్పించాలని చెప్పారు. మైనార్టీలకు సంక్షేమం, భద్రతను కల్పించారన్నారు. వారికి ప్రత్యేకంగా పథకాలు అందించారని చెప్పారు. తొలిసారిగా డ్వాక్రా మహిళ సంఘాల ఏర్పాటు చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. సంస్కరణలు అమలు చేసిన వ్యక్తి దాని ద్వారా అద్భుతమైన ఫలితాలు రాబట్టిన వ్యక్తి కూడా చంద్రన్నేనని తెలిపారు. ప్రతి గ్రామంలో పిపిపి విధానంలో నేషనల్ హైవేకు అంకురార్పణ చేస్తూ గ్రామ గ్రామాన రహదారుల నిర్మాణానికి చంద్రన్న శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ కి ప్రాధాన్యమిస్తూ హైటెక్ సిటీ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కళాశాల నిర్మించారని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారన్నారు. విజన్ 20 20తో పాలనకు కొత్త రూపు తీసుకొచ్చిందని చెప్పారు. విద్యా రంగంలోని నూతన మార్పులకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే 1.80 లక్షల టీచర్లు నియమించి నాలెడ్జ్ అకాడమీకి నాంది పలికారన్నారు. దేవాలయాలను పరిరక్షిస్తూ స్థానిక టూరిజానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడున్న విషయాన్ని గుర్తు చేశారు. డిజిటల్ గవర్నెన్స్ తో సేవలను మరింత సులభతరం చేశారని డిజిటల్ కరెన్సీ కమిటీకి చంద్రబాబు నాయుడు నేతృత్వం వహించారన్నారు. స్వచ్ఛభారత్ కమిటీకి కూడా నేతృత్వం వహించి ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను తీసుకొచ్చారన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీని ఆంధ్ర ప్రదేశ్ కు పరిచయం చేసిన వ్యక్తి చంద్రన్న అన్నారు. అన్నదాతకి అండగా నిలవాలని ఉద్దేశంతో నదులను అనుసంధానం చేయడంలో చంద్రబాబు విజయం సాధించారని అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు చేసినటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి అన్నారు. రియల్ టైం గవర్నెన్స్ పారదర్శక పాలన తీసుకొచ్చిన వ్యక్తి రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకరం చుట్టి మధ్యలో ఆగిపోయిన మళ్లీ దాని నిర్మాణం కోసం ఇప్పుడు సాయి శక్తుల కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ లో కొట్టుకొని కాపీ చేసి తీసుకురా అరకు వ్యాలీ మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, డుంబ్రిగూడ మండలం అధ్యక్షుడు కిల్లో ఆనంద్ రావు, హుకుంపేట మండలం అధ్యక్షుడు శతక బొంజు బాబు, పెదబయలు మండల అధ్యక్షుడు వెచ్చంగి కొండయ్య, మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, కోపరేట్ చైర్మన్ పాంగి సుబ్బారావు, సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, మాజీ సర్పంచ్ కొర్ర ఓనాది, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోండా వినోద్, మాడగడ పంచాయతీ అధ్యక్షుడు కొర్ర సుబ్బారావు, పెదలబుడు పంచాయితీ అధ్యక్షుడు బోయి దామోదర్, పాతకోట పంచాయతీ అధ్యక్షుడు కొర్ర నరసింగరావు, క్లస్టర్ ఇన్చార్జి కూడేల్ నూకరాజు, క్లస్టర్ ఇన్చార్జి కొర్ర నాగరాజు, టిడిపి సర్పంచ్ లు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ గేమ్‌చేంజర్ కానుంది





భిమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**భిమిలి పెన్ పవర్, సెప్టెంబర్ 1 :**కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని, తానే కూడా ఆయన శిష్యుడినని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎం.వి.పి కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు.చంద్రబాబు విద్యార్థి సంఘం నాయకుడి నుంచి ప్రజాప్రతినిధి, ఆపై ముఖ్యమంత్రి స్థా యికి చేరుకోవడం ప్రేరణాత్మకమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు సార్లు, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రెండు సార్లు మొత్తం 5,442 రోజులపాటు ముఖ్యమంత్రిగా సేవలందించి రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. హైదరా బాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకురావడం ఐటీ రంగా నికి గేమ్‌చేంజర్ అయినట్లే, విశాఖలో 6 బిలి యన్ డాలర్లతో ఏర్పడబోయే గూగుల్ డేటా సెంటర్ కూడా భవిష్యత్‌లో అటువంటి గేమ్‌చేం జర్ అవుతుందని గంటా అభిప్రాయపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్, శంషాబాద్ విమానాశ్రయం, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని అన్నారు.రూ.500గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6,000కి పెంచింది చంద్రబాబేనని ఆయన గుర్తు చేశారు. సంక్షేమాన్ని మాత్రమే కాదు, పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్ర సంపదను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. విశాఖకు టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి కంపెనీలు రావడంలో చంద్రబాబు పాత్ర కీలకమని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి సభలకు జనం రాకపోవడంతో గ్రాఫిక్స్ జిమ్మిక్కులు చేస్తున్నా రని గంటా ఎద్దేవా చేశారు. మునిగిపోతున్న వైసీపీ నాయకులు జనసేన, బీజేపీ వైపు వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. "ముఖ్యమం త్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు" పూర్తి అయిన సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శించి, కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలతతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా భారీ అన్న సమారాధన



**గాజువాక పెన్ పవర్, సెప్టెంబర్ 01:** నాతయ్యపాలెం గ్రామం, ఎరుకులమ్మ విధిలో ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో జరిగిన భారీ అన్నసమారాధన కార్యక్రమనికి 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి కార్యక్రమం ప్రారంభించారు. అలానే 69 వార్డు జనసేన అధ్యక్షుడు సంద్రాన భాస్కర్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు నాతయ్యపాలెం గ్రామ పెద్దలు. సంద్రాన వరహాల రాజు , గొల్లవిల్లి నరసింహ రావు పాల్గొన్నారు. తమ ఆహ్వానం మన్నించి కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ఫ్రెండ్లీ యూత్ కమిటీ సభ్యులు అయినటువంటి రాజా ,బాబ్జీ ,వెంకట రమణ ,విజయ్ , తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ ప్రారంభ కార్యక్రమం

- ప్రతి రైతు రాజ్మా విత్తనాలు తీసుకొని పంటసాగు చేసుకోవాలి.
- మండల వ్యవసాయశాఖధికారి గిరిడ మురళీ కృష్ణ.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 01.**మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో రాజ్మా విత్తనాలు గిరిజన రైతులకు ఎంపీడీవో వి సూర్యనారాయణమూర్తి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ చేతుల మీదుగా రైతులకు పంపిణీ ప్రారంభ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న రాజ్మావిత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. తదనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి గిరిడా మురళికృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం గిరిజన రైతులకు 90శాతం సబ్సిడీ తో రాజ్మా విత్తనాలు పంపిణీ చేస్తుందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల పరిధిలో 23పంచాయతీలో గల రైతులకు పంపిణీకి 334 క్వింటాలు సుమారు1800 ఎకరాలకు రాజ్మా విత్తనాలు సిద్ధంగా ఉందని, విత్తనాలు 90 సబ్సిడీతో రబీలో పంట వేసుకునే రైతులకి మాత్రమే పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. ఆయా పంచాయతీలలో మంగళవారం నుంచి రైతు సేవాకేంద్రాల పరిధిలో ఉండే రైతులకు గుర్తించి గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంపిణీ చేస్తామన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టా జెరాక్స్ కాఫీలు వ్యవసాయ సహాయకులు అందజేస్తే రాజ్మా విత్తనాలు తీసుకొని వెళ్లవచ్చని సూచించారు. అలాగే విత్తన శుద్ధి సుడోమోనస్ 500 గ్రాములు విత్తనాలతో పాటు రైతులకి ఉచితంగా ఇస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి సత్యనారాయణ, టిడిపి నాయకులు బలరాం, లక్ష్మణ్, చిన్ని, రామారావు, వైసీపీ మండల అధ్యక్షులు పి పద్మారావు, దామోదరం, సీపీఎం నేతల శ్రీను, వ్యవసాయ శాఖ సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి

45 వ వార్డులో 88.05 లక్షల తో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన.





**విశాఖ ఉత్తరం పెన్ పవర్ సెప్టెంబర్ 01** :విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ 45 వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తర నియోజకవర్గం శాసనస భ్యులు పి.విష్ణుకుమార్ రాజు , వార్డు కార్పొరే టర్ కంపా హనోక్ తో కలిసి శంకుస్థాపన చేశా రు.పి నగర మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో రాష్ట్రంలోనే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ముందువరసలో ఉందన్నారు. పార్టీలకతీ తంగా వార్డుల అభివృద్దే ధ్యేయంగా విశాఖ నగరాభివృద్ధి జరుగుతుందన్నారు. 45 వార్డు లో జీవీఎంసీ నిధులతో ప్రజలకు అవసరమ య్యే మౌలిక వసతులు కల్పించేందుకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 45 వ వార్డు లక్ష్మీనారాయణ పురం - 2 అంగన్వా డీలో 19.40 లక్షలతో రక్షణ గోడ, టాయిలెట్ నిర్మాణం కొరకు, శివ శంకర రజకుల కాలనీ లో 18.80 లక్షలతో సిసి రోడ్లు ,డ్రైన్లు కొరకు, నర సింహ నగర్ లో 11 లక్షలతో 600 ఎంఎం సిసి డ్రైన్లు మరమ్మత్తుల కొరకు, ఎన్ హెచ్ 16 సర్వీస్ రోడ్డు వాసుదేవా నగర్ లో 18 లక్షలతో %ఎ=జజ% రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు, ఎన్ హెచ్ 16 నుండి ఎ ఎస్ ఆర్ నగర్ టాయిలెట్ వరకు 19.85 లక్షల వ్యయంతో %వాఔ% డ్రైన్ పునర్నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని మేయర్ తెలిపారు.అనంతరం ఉత్తర నియోజ కవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అలాగే ఉత్తర నియోజకవర్గం లోని 45 వార్డు లలో పలు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ఉత్తర నియోజవర్గంలోని అన్ని వార్డులను సమదృష్టితో అభివృద్ధి చేస్తామని శాసనసభ్యు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు శ్యామలా దీపిక,మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు, టిడిపి వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, టిడిపి నాయకులు గొలగాని సౌజన్య, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ఘనంగా ఈ శక్తి సూపర్ హిట్ కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్ సెప్టెంబర్ 01:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్త్రీ శక్తి సూపర్ హిట్ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి 87వ వార్డు మహిళలతో సభా ప్రాంగణానికి బయలుదేరి వెళుతున్న రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ అమలచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు,కణితి ఈశ్వరరావు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, మహిళా వార్డు అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి.



**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 01:** జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం అర్హులందరకు పెన్షన్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారంగా పెంచుతానన్న రుసుము ఒకేసారి పెంచి ఇంటికి పెద్దదిక్కుల ఒకటో తారీఖున పెన్షన్ రూపంలో అందజేస్తున్నారని. ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన వారికి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, చొప్పా నూకరాజు, కడుపుట్ల శ్రీను, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలనే ఆశయం



- క్రీడా ప్రాంగణాలు వాటి అభివృద్ధికి పల్లా
- ప్రత్యేక చర్యలు
- పలువురు క్రీడాకారులు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

**గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్ 01:**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి క్రీడలు అంటే అపారమైన ప్రేమ, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా యువత మంచి మార్గంలో నడవటానికి క్రీడలు కూడా ఎంతో దోహదపడతాయని సదుద్దేశంతో తలారివాని పాలెం,దిబ్బపాలెం బొర్రమాంబ అమ్మవారి ఆలయం దగ్గరలో ఖాళీగా ఉన్న 6 ఎకరాల 40 సెంట్లు స్థలంను స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తయారు చేసి అగనంపూడి పెద్దలకు,యువతకు క్రీడలు, వ్యాయాయం చేసుకునే అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 2014 నుండి నిరంతర కృషి చేస్తున్నారు, అందులో భాగంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ యొక్క స్థలంలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేయిస్తున్నందుకు మరియు అగనంపూడి ప్రాంతాన్ని అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ అగనంపూడిని ముందుకు నడిపిస్తున్నటువంటి రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యేపల్లా శ్రీనివాసరావు కి 85వార్డ్ కూటమి నాయకులు, వార్డ్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పనులను పరివేక్షిస్తున్న 85 వార్డ్ టిడిపి అధ్యక్షుడు మరియు ఇన్చార్జ్ కర్రి దశే%శీ%ద్ర విందుల రాజు,,డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, ఈగల నర్సింగరావు, పొన్నగంటి వెంకటరమణ, ఈగల పోలినాయుడు, కమాండో నూకరాజు, ఉరుకూటి రాజు, అండిబోయిన మంగరాజు, ఎలమంచిలి వీరప్పారావు,శీరంశెట్టి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం గా చంద్రబాబు 30 ఏళ్ల ప్రస్తానం..






**-మహిళా సాధికారత, సంక్షేమానికే మొదటి ప్రాధాన్యం**
**-టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**గాజువాక, పెన్ పవర్, సెప్టెంబర్ 01**

ఈరోజు జగ్గు జంక్షన్, గాజువాకలో స్త్రీ శక్తి - సూపర్ సిక్స్, సూపర్ హిట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, ముఖ్యమంత్రిగా ఆయన చూపిన దూరదృష్టి, అంకితభావం, అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం సంపాదించాయని అన్నారు. 30 ఏళ్లలో చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగా డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చి మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారు. దివంగత నేత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే, మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తుల హక్కులు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు పునాది వేశారు. అలానే రెండు రూపాయల కిలో బియ్యం వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేసి, పేదల జీవితాల్లో వెలుగు నింపారు. అదే దారిలో, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల శక్తి, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతున్నారు. ఉచిత బస్సు సదుపాయం వల్ల లక్షలాది ఆడబిడ్డలు, మహిళలు, చిన్న వ్యాపారస్తులు, కూలీలు ప్రయోజనం పొందుతున్నారు. ఆడబిడ్డకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం ద్వారానే నిజమైన సమాజ పురోగతి సాధ్యమని ఆయన చూపించారు. 90లలో ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ అనేది ఒక లగ్జరీగా ఉన్నప్పుడు, మహిళలు పొయ్యిల పొగతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించి, దీపం పథకం ద్వారా పది లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి చరిత్ర సృష్టించారు. అదే నేడు దీపం%-%2రూపంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే స్థాయికి వచ్చింది.ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే, చంద్రబాబు మహిళా సాధికారత కోసం, కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం, సామాజిక న్యాయం కోసం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. మహిళలు ఎక్కడైనా భద్రంగా, గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయి.వితంతువులకు పెన్షన్లు, 'తల్లికి వందనం'పథకం ద్వారా ప్రతి తల్లిని గౌరవించే కార్యక్రమాలు, ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రత్యేకమైన సంక్షేమ చర్యలు చేపడుతున్నారు. అలాగే గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడిన అంగన్‌వాడీలకు ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని వారి జీతాలు రూ.4,200 నుండి రూ.10,500కు పెంచారని, హెల్పర్ల జీతాలు కూడా పెంచారని చెప్పారు. అంతేకాకుండా గ్రాడ్యుటీని అమలు చేయడం, ఫోన్లలో పనిభారాన్ని తగ్గించి కొత్త ఫోన్‌లు ఇవ్వడం వంటి చర్యలు కూడా చేపడుతున్నారని వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించి విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ఇవన్నీ తెలుగుదేశం పార్టీ మహిళల సంక్షేమంపై చూపుతున్న అంకితభావానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీకి మహిళల పట్ల ఉన్న గౌరవం, కట్టుబాటు ఎప్పటికీ నిలిచి ఉంటుంది పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## క్షతగాత్రులకు జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర పరామర్శ





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్01.**అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం, చింతలవిధి సమీపంలో ఆదివారం సాయంత్రం వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపుపై స్కార్పియో దూసుకొచ్చి ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వంతాల దాలిమా, కొర్ర విశ్వలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వీరితో పాటు దోడుపుట్టు సర్పంచ్ తండ్రి హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న చందోర్ ని కూడ పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడ వైద్యులకు సూచించారు. క్షతగాత్రులు పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తనతో చెప్పారని, త్వరగా కోలుకునేలా అన్ని రకాలుగా వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరినట్లు ఆమె తెలిపారు. వినాయక నిమజ్జన సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పాడేరులో దురదృష్టవశాత్తు జరిగిన ఈ ప్రమాదం తనకు దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

# మేయర్ ను కలిసిన జీ.వీ.ఎం.సీ ప్రధాన ఇంజినీరు .



**విశాఖ,దక్షిణం పెన్ పవర్ సెప్టెంబర్ 01 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన ఇంజినీరుగా బాధ్యతలు స్వీకరించిన పి వి వి సత్యనారాయణ రాజు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా మేయర్ ఛాంబర్ లో కలిసి జీవీఎంసీలో పర్యవే క్షక ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న తనకు ప్రభుత్వం జీవీఎంసీ ప్రధాన ఇంజనీరుగా పదో న్నతిని కల్పించిందని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ జీవీఎంసీ లో పర్యవేక్షక ఇంజనీరు గా విధులు నిర్వహిస్తూ అదే జీవీఎంసీలో ప్రధాన ఇంజనీరుగా పదోన్నతిని పొందడం అభినందనీ యమన్నారు. జీవీఎంసీలో ప్రధాని ఇంజనీరుగా జీవీఎంసీ లో చేపడుతున్న అభివృద్ధి పనులను, ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అలాగే చేపట్టబోతున్న కొత్త ప్రాజెక్టులపై , ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ ప్రధాన ఇంజనీర్ పి వి వి సత్యనారా యణ రాజును మేయరు అభినందిస్తూ ప్రశంసించారు.

## రాష్ట్రస్థాయి సేవారత్న పురస్కారం అందుకున్న జర్నలిస్టు ఎల్లాజీ



**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 01)** :విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సేవారత్న పురస్కారాలు ఘనంగా బహూకరించారు. సమాజానికి విశిష్టమైన సేవలు అందించిన పలువురిని ఈ సందర్భంగా సత్కరించారు. నర్సీపట్నం ఏపీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సూర్య రిపోర్టర్ ఎల్. ఎల్లాజీకి కూడా ఈ అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు దుస్తులు, రగ్గులు, వైద్య సహాయం, అన్నదానం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు, అలాగే నిజాయితీతో జర్నలిజం వృత్తి కొనసాగిస్తున్నందుకు ఆయనను సామాజిక సేవ ఉత్తమ జర్నలిస్టు విభాగంలో రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డుతో గౌరవించారు. ఈ సందర్భంగా ప్రజాసంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగ సాయిరెడ్డి మాట్లాడుతూ “సామాజిక సేవలో మరింత ముందుండాలి, జర్నలిజం విలువలను కాపాడాలి. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తెచ్చి, అధికారులను నిలదీసే కథనాలు రాయాలి” అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రజాసంకల్ప వేదిక ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి, జీవీఎంసీ కమిషనర్ నల్లనయ్య, ఉత్తరాంధ్ర అధ్యక్షులు బంగారయ్యతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన వేదిక అధ్యక్షులు, ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 7 ఫిర్యాదులు



**వేపగుంట, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 7 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 6, ఏపీ డీవోకి 1 వచ్చాయి. ఫిర్యాదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో అవకతవకలు : జల్లి సుధాకర్ ఆరోపణ



**చింతపల్లి, పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 077 ప్రకారం రోస్టర్ పద్ధతిలో 2025 డీఎస్సీ నిర్వహించాలని వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు.

జల్లి సుధాకర్ మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రకారం కటాఫ్ మార్కులు స్పష్టంగా తెలియజేయకపోవడం అన్యాయం అని, ఓపెన్ కేటగిరీలో సాధించిన అభ్యర్థులను రిజర్వేషన్లలో చూపించడం తగదని అన్నారు. ఈ విధానం వల్ల రిజర్వేషన్ కేటగిరీలో చివరి ర్యాంక్ పొందిన వారికి అన్యాయం జరుగుతోందని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వం కావాలనే అవకతవకలు చేసి డీఎస్సీని కోర్టు పరిధిలోకి నెట్టివేసి, చివరికి రద్దు చేయాలనే కుట్ర చేస్తున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే నిరుద్యోగులతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు.

“ప్రతి అభ్యర్థి న్యాయం కోసం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వ కుట్రలకు తగిన సమాధానం ఇవ్వాల్సిన రోజులు వస్తాయి” అని జల్లి సుధాకర్ స్పష్టం చేశారు.

## కనులపండువగా శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం







**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి నిత్య కల్యాణం కనులపండువగా జరిగింది. ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ స్వామివారి నిత్య కల్యాణం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావు దంపతులు హాజరయ్యారు.

అందమైన అలంకరణలతో శోభాయమానంగా వెలిగిపోతున్న కల్యాణ మండపంలో అర్చక స్వాములు ఉత్సవమూర్తులైన శ్రీ గోవిందరాజస్వామిని, ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి అధిష్టింపజేశారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

పాంచరాత్రాగమశాస్త్రం ప్రకారం కల్యాణ క్రతువును అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో వేడుక ప్రారంభమైంది. భక్తుల గోత్రనామాలతో సంకల్పం పఠించిన అనంతరం, స్వామివారికి కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి పవిత్ర క్రతువులు నిర్వహించారు. ?తదుపరి, జీలకర్ర, బెల్లం, మాంగళ్యధారణ ప్రక్రియలతో కల్యాణ మండపం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పవిత్రమైన తలంబ్రాల క్రతువును అత్యంత సుందరంగా జరిపించారు. కల్యాణం అనంతరం మంత్రపుష్పం, మంగళాశాసనాలు ఆలపించారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేసి, స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## జీవో నెంబర్ 3 కి ప్రత్యామ్నాయం కల్పించాలి.

- గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు 100% శాతం గిరిజన అభ్యర్థులకే కేటాయించాలి.
- ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలో నిరసన. కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 01,పెన్ పవర్.** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సోమవారం నాడు రాలి నిర్వహిస్తూ,నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి మండంగి.రమణ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల అనుగుణంగా ఆదివాసి ప్రాంతాల్లో 100% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాడుతుందని జీవో నెంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియమకాల్లో చట్టం చేసి రాజ్యాంగంలోని 9 షెడ్యూల్లో చేర్చాలని కోర్టు జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతాల్లో జీవో నెంబర్ 3 చట్టబద్ధత ఉండగా 19వ శాఖలో 36 రకాల ఉద్యోగ అవకాశాలు ఆదివాసీలకు హక్కుగా పొందే వారని 2020లో సుప్రీంకోర్టు జీవో నెంబర్ మూడు రద్దు చేయడంతో ఏజెన్సీలో హక్కుగా పొందే అవకాశాలు లేకుండా పోయాయని జీవో నెంబర్ 3 చట్టబట్టత ఉండగా ఏజెన్సీ ప్రాంతంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో వందలాది పోస్టు ఆదివాసి యేతరులు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు.మేఘ డీఎస్సీలో స్పెషల్ డిఎస్సి విడుదల చేయకుండా ఆదివాసి అభ్యర్థులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలిపారు,దీనివల్ల గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగం పెరిగి వలసబాట పడుతున్నారని,గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత మరింత తగ్గిపోతోందని తెలియజేసారు.కావున ఏదైతే ఎన్నికలకు ముందు ప్రభుత్వం వాగ్దానం చేసిందో దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి,అనిల్.ఏ,గంగారావు, యువజన సంఘం సభ్యులు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ కంటి రోగుల జీవితాలకు కొత్త వెలుగులు




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 01 :** పేదలకు ఆధునాతన నేత్ర వైద్యం అందిస్తూ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి అంధత్వాన్ని నివారించడంలో విశేష సేవలు అందిస్తోంది. దివంగత ఆత్మకూరి శంకరరావు ఆశయంతో 1997లో స్థాపించబడిన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం విశాఖపట్నంలో 200 పడకల సౌకర్యాలతో, 8 ఆధునిక ఆపరేషన్ థియేటర్లతో ప్రతిరోజూ వందలాది శస్త్రచికిత్సలు చేస్తోంది.గత 28 ఏళ్లలో 4.90 లక్షలకు పైగా శస్త్రచికిత్సలు, 28.50 లక్షల అవుట్ పేషెంట్లను పరీక్షించింది. శ్రీకాకుళం, మధురవాడ, మద్దిలపాలెం, గాజువా కలలో శాఖలతో విస్తరించి, రాష్ట్రంలో ప్రముఖ నేత్ర సంరక్షణ సంస్థగా నిలిచింది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొందిన ఈ సంస్థ వైద్య విద్యలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

సెప్టెంబర్ 2న వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనం గా జరుపుకోనున్న ఈ ఆసుపత్రి, శంకరరావు దార్శనికతకు ప్రతీకగా సమాజానికి కొత్త వెలు గులు నింపుతోంది.

## కాఫీ పంటకు బెర్రీ బోర్రర్ వ్యాధిపై అవగాహన

కాఫీ రైతులకు అవగాహన కల్పిస్తున్న కాఫీ ఏఈఓ ధర్మారాయి.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 1:-** కాఫీ పంటకు సోకే బెర్రీ బోర్రర్ వ్యాధి పట్ల కాఫీ రైతులు అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని కాఫీ ఏ ఈ ఓ ధర్మారాయి అన్నారు. అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు లతో కలిసి సోమవారం ఆ పంచాయతీలోని భూసులకోట, ఉసిరిపుట్టు, మాడెంబంద గ్రామాలలో కాఫీ రైతులకు కాఫీ బెర్రీ బోర్రర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. అరకు తదితర ప్రాంతాలలో కాఫీకి ఈ వ్యాధి సోకిందని, అటువంటి పరిస్థితి ఈ ప్రాంతంలో రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని రైతులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో గిరి రైతులకు కాఫీ పంట ప్రధాన ఆర్థిక వనరు అన్నారు. అటువంటి కాఫీ పంటకు వ్యాధులు సోకితే తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. అటువంటి సమస్యలను ఆదిలోనే అంతం చేయాలనే లక్ష్యంతో కాఫీ రైతులకు కాఫీకి సోకే అవకాశం ఉన్న బెర్రీ బోర్రర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కాఫీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ సీ బాలకృష్ణ, కాఫీ లైజన్ వర్కర్లు కిముడు గిరి ప్రసాద్, కవడం కృష్ణ, రమణ బాబు, అధిక సంఖ్యలో మూడు గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొన్నారు.

## సేవాసాగరంలో 70 వసంతాలు - బీషప్



డా. కె.ఆర్. సింగ్ మానవతా మార్గదర్శి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, సెప్టెంబర్ 01 :** యూసిఐఎం వ్యవస్థాపకులు, నేతన్య సంఘాల అధ్యక్షులు బీషప్ డాక్టర్ కె.ఆర్. సింగ్ 70వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, మానవతా సేవల్లో ఆయన చేసిన విశేష కృషిని గుర్తుచేసుకుంటూ అనేక మంది శుభాకాంక్షలు తెలియజేశారు.విధవరాళ్లు, వృద్ధులు, అనాధ పిల్లలకు ఆశ్రయం, ఆహారం అందిస్తూ సమాజంలో ఆదరణగా నిలుస్తున్న డాక్టర్ సింగ్ కొండజాతి ప్రాంతాల్లో డే స్కూల్స్ నిర్వహిస్తున్నారు. ఒరిస్సాలోని బొండా తెగలకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉపాధి అవకాశా ల కోసం కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే ఎయిడ్స్, కుష్ఠరోగులతో బాధప డుతున్న వారికి వైద్య, ఆర్థిక సహాయం అంది స్తూ మానవతా విలువలను నిలబెడుతున్నారు.

ఈ సందర్భంగా నేతన్య సంఘాలు, దైవసేవ కులు, సహచరులు ఆయనకు హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ఎన్నో కుటుంబాలకు ఆశీర్వాదంగా నిలవాలని ప్రార్థించారు.

# సిలిండర్ పేలుడు బాధిత కుటుంబానికి 10 లక్షల సహాయం

**దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 01 :**సిలిండర్ పేలుడు ఘటనలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మరణించిన 37వ వార్డు, తెలుకుల వీధికి చెందిన ఇప్పిలి రంగారావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందింది. ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చెక్కును స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, దురదృష్టకరమైన ఈ ఘటన పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సౌత్ టిడిపి ఇన్‌చార్జ్ సుధాకర్, పెద్దలు నరసింహాచారి, ఉమా మహేశ్వరరావు, రవి, చిన్న, తాతాజీ, త్రినాధ్, తాతారావు, ఎమ్మార్వో మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన



**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం నందు శ్రీ స్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

## పింఛన్లు తొలగింపు అంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 01:**అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు సమపాళ్లలో అందిస్తుంటే వైసీపీ జీర్ణించుకోలేక కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుంది అని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు.జీవీఎంసీ 76 వ వార్డు,గోపాలరెడ్డి నగర్,గాంధీ నగర్ లో వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావుతో కలిసి పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఒక్క ఏపీలోనే పింఛన్ల పథకం పేదల హృదయాల్లో నిలిచిపోయిందన్నారు.అర్హుల%శీ%దరికీ పింఛన్లను అందజేస్తుంటే దివ్యా%శీ%గుల పింఛన్లను తొలగిస్తున్నారంటూ వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తుందని దీనిని కూటమి నేతలంతా తిప్పికొట్టాలని సూచించారు.కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లకు త్వరలోనే న్యాయం జరుగుతుంది అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి,వార్డు తెదేపా అధ్యక్ష,కార్యదర్శులు జిత్తుక అప్పలరాజు,కూన వెంకటరావు,జనసేన ఇన్ఛార్జ్ ముమ్మన మురళి,బొడ్డు సత్యారావు,సోములు,సత్తిబాబు,కె.నాగు,పీత నాగరాజు,వార్డు మహిళా అధ్యక్షురాలు కె.లక్ష్మి,జీలకర్ర రమణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య సంచాలకులు





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) డాక్టర్ రఘునందన్ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

?ఉదయమే ఆలయానికి విచ్చేసిన డాక్టర్ రఘునందన్‌కు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు సాదర స్వాగతం పలికారు. ముందుగా ఆయన కప్పస్తంభ మాలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

?దర్శనానంతరం ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలను అందజేశారు.

## సింహాచలం నిత్య అన్న ప్రసాదానికి విశిష్ట విరాళాలు



**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో నిత్య అన్నప్రసాదం కోసం విశిష్ట విరాళం అందజేశారు. శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదం స్కీమ్‌కి భక్తుల విరాళాలు అందుతున్నాయి. ఈ క్రమంలో రూ.3 లక్షల116లు విరాళంగా సమర్పించారు. అందులో చింతల అప్పలనాయుడు, చిన్నమ్మ దంపతులు రూ. లక్ష 116లు, చింతల రామకృష్ణ, మాధురి (శ్రీకాంత్) దంపతులు రూ. ఒక లక్ష, చింతల మురళికృష్ణ, ధనలక్ష్మి దంపతులు రూ. ఒక లక్ష మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వెంద్ర త్రినాధరావుకి అందజేశారు. విరాళ సమర్పణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం, వేదపండితుల ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంద్ర త్రినాధరావు మాట్లాడుతూ భక్తుల ఉదార విరాళాలతో నిత్య అన్నప్రసాదం సేవ మరింత విస్తృతంగా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బహిరంగ సభ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్**







**ఎన్ఏడి, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** కూటమి ప్రభుత్వం ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకంలో భాగంగా 90వ వార్డ్, ఎన్ఏడి కొత్త రోడ్ నందు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించాడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శ్రీ భారత్ చేతులు మీదగా రూ.2 లక్షల, 77 వేలు చెక్కును పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా రాణించే విదంగా స్త్రీ శక్తి పథకం ద్వారా సంక్షేమ పథకాలను మహిళలకు అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకం తీసుకొచ్చారన్నారు. వివిధ రంగాల్లో రాణించి, ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా కప్పి, సీల్డుతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పరిశీలికులు రంగానాయకులు టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడీ రమణ, దాడి వెంకట రమేష్, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, జనసేన నాయకురాలు అంగ ప్రశాంతి, బిజెపి నాయకురాలు నాదెళ్ల జ్యోతి, మరియు నియోజకవర్గ కూటమి నేతలు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 32 ఫిర్యాదులు స్వీకరణ





**సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు**

**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబరు 1 :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 32 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 18, కుటుంబ కలహాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 12గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ, న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు





**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 1 :-** చింతపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వర్తక సంఘం, మైలుకూలి వీధి, నెయ్యల వీధి , కుమ్మర వీధి, పెద్ద పైపు వీధి, వినాయకుడి విగ్రహాలు, నిమజ్జన చేయడానికి జోరు వర్షంలో యువతి యువకులు,, డాన్సులతో ఉత్సాహంగా జరిగింది, పోలీసు బందోబస్తు మధ్య వినాయక చవితి ఉత్సవాలను స్థానిక పెద్దలు నాయకుల ప్రోత్సాహంతో నిర్వహిస్తారు. నిర్వహించిన ఆ దేవదేవుని ఆశీస్సులు పొందే భాగ్యం కలిగిందన్నారు. కార్యక్రమంలో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమం జయప్రదం చేశారు.

# క్రీడల ద్వారా ప్రతిభకు వేదిక.. విద్యార్థుల విజయమే గర్వకారణం

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**









**అనకాపల్లి, (కృష్ణ దేవిపేట), పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో అనకాపల్లి జిల్లాలో విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల ప్రకాశం జిల్లా, కావలిలో జరిగిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు మరియు అచ్యుతాపురం మండలం, నునపర్తి గ్రామం, రావికమతం మండలం, అజ్జాపురం చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో విజయాలు సాధించారు. ఉమ్మడి విశాఖ జిల్లా బాలికలు ప్రథమ స్థానం, మహిళలు ప్రథమ స్థానం, సీనియర్స్ పురుషులు ద్వితీయ స్థానం, బాలురు తృతీయ స్థానం సాధించడంలో పై విద్యార్థులు ప్రతిభ చూపారు. వీరితోపాటు కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం చెందిన కొంతమంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు జడ్పీ హైస్కూల్, కేడీపేట పోలీసువారి ఆధ్వర్యంలో అందజేసిన కోచింగ్లో పాల్గొని తద్వారా విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన పి.అఖిల్, 9వ తరగతిను నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు అభినందించారు. బాలురు 2వ స్థానం, బాలికలు 2వ స్థానం, సీనియర్లు 3వ స్థానం సాధించడం ద్వారా అనకాపల్లి జిల్లా పేరు మరింత ఎత్తుకి తీసుకెళ్లారు. ఈ క్రీడా పోటీల ద్వారా 30 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మెరిట్ సర్టిఫికెట్లు పొందగా, గత ఏడాది 5 మంది విద్యార్థులు ఉచిత ఇంజినీరింగ్ సీట్లు, తాజాగా 3 మంది విద్యార్థులు ఐఐటీ సీట్లు, స్పోర్ట్స్ కోటా ద్వారా సాధించడం విశేషం. అంతేకాక, రాబోయే జాతీయ క్రీడలకు ఆరుగురు అనకాపల్లి జిల్లా నుండి, 5 మంది శ్రీకాకుళం జిల్లా తరపు నుండి విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపిక కావడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు. జిల్లా ఎస్పీ ప్రోత్సాహం మేరకు, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్సై వై.తారకేశ్వరరావు, అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామానికి చెందిన ఆర్.ఐ., గ్రేహౌండ్స్ పెద్దపూడి శంకరరావు, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం అందించడంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయి. వీరిద్దరూ బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో స్పోర్ట్స్ కోట ద్వారా సబ్ ఇన్స్పెక్టర్లగా ఉద్యోగాలు, 2012లో పొంది ఉన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి వీరు తీసుకున్న చర్యలు ఫలించి, ప్రస్తుతం ఎంతోమంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడ ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభావంతులుగా నిలిచారు. క్రీడలు క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, జట్టు భావన నేర్పుతాయి. విద్యార్థుల విజయం భవిష్యత్తు తరాలకు ప్రేరణ కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో భాగంగా 92వ వార్డు, వెంకటాపురం, నందమూరి నగర్, కంపరపాలెంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, తమ చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డ్ అధ్యక్షులు కంపర ఆనంద్, కూటమి నేతలు నాగులుపల్లి లత, చింతడ పద్మవతి, పిడుగు మంగ లక్మి, గుంతిన శ్రీను, సునీల్, హేమంత్ వర్మ, తాతబాబు, బూత్ ఇంచార్జ్ లు, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**లబ్ధిదారుల ఇంటికే కార్పొరేటర్ హేమలత**

**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 1 :**5వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్య రాలు మొల్లి హేమలత సచివాలయ కార్యద ర్శులతో కలిసి లబ్ధిదారుల ఇంటికే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఆమె మాట్లా డుతూ పింఛన్ల పెంపుదలతో పాటు భర్త మృతి చెందిన సందర్భంలో వితంతు వులకు వెంటనే పింఛన్లు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభి వృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తు న్నారని, ఆయనను విజనరీ లీడర్గా అభినం దిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గణేశుని అన్నదానానికి వాసుపల్లి ఐదు వేల విరాళం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ సెప్టెంబర్ 1:** వినాయక ఉత్సవాల సందర్భంగా జరిగే అన్నదాన కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ రూ.5,000 విరాళం అందజేశారు. 30వ వార్డు కోడిపందాల వీధి ఐకానిక్ బాయ్స్ ఆధ్వర్యంలో జరిగే అన్నదానానికి వాసుపల్లిని కమిటీ సభ్యులు ఆసీలమెట్ట కార్యాలయంలో కలసి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ పేదల కోసం జరిగే సేవా కార్యక్రమాల్లో, దైవకార్యక్రమాలతో అనుబంధమైన అన్నదానంలో భాగస్వామ్యం కావడం తనకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు.
కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాలరావు, జిల్లా మహిళా విభాగం సెక్రటరీ దశమంతుల రామలక్ష్మి, సౌత్ మహిళా విభాగం ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు వేణు, మహిళా నాయకురాలు దశమంతుల సంతోషి, ఐకానిక్ బాయ్స్ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కొమ్మంగి కాలనీలో వినాయకుడు నిమజ్జనం



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**-చింతపల్లి మండలంకొమ్మంగి కాలనీలో ఘనంగా జరిగిన వినాయక చవితి పండుగ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి సన్నిధిలో పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో అందరి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని పాడి పసిడి పంటలు బాగుం డాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సంతర్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం పండ రామకృష్ణ మూర్తి కుటుంబ సభ్యులు స్వామి వారికి నైవేద్యంగా సమర్పిస్తూ వస్తున్న ప్రసాదం లడ్డుని వేలం పాట ద్వారా స్థానిక మహిళలు కుడుముల అపర్ణ పండ మౌనిక కుడుముల మంగ కొర్లబు కాంతమణి తలారి ఝాన్సీ కుడుముల దేవి ఇరువురు స్నేహితులు ఎటువంటి పోటీతత్వం లేకుండా ఉమ్మడిగా 15 వేలు ప్రసాదం లడ్డుదక్కించుకున్నరు అనంతరం కోలాటం,దింసా, సౌండ్ సిస్టమ్ తో గ్రామంలో అందరూ చిన్న పెద్ద కలిసి కట్టుగా ఎంతో ఉత్సాహంగా స్వామి వారి అనుపు ఉత్సవం జరిపారు.ద

# పింఛన్ దారులు ఆందోళన అక్కరలేదు

- టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 01.**పింఛన్ల అర్హులందరూ ఆందోళన చెందవలసిన అక్కరలేదని, ఎవరి పింఛన్ కూడా రద్దు కాదని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ అన్నారు. టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు, పనసపుట్టు, కించాయిపుట్టు, జర్జుల, ఏనుగురాయి, వనభసింగ్ పంచాయతీలలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేయటం జరిగిందనీ జగత్రాయ్ తెలిపారు. రాష్ట్ర ఎస్,టి,ఎస్ సి, సెల్ కార్యదర్శి జి రామమూర్తి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాష్ట్రములో కొత్తగా నాలుగు లక్షల పెన్షన్ల మంజూరు చేసిందని, ఎవరి పెన్షన్ తొలగించలేదనీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ అర్హులందరికీ పంపిణీ చేస్తుందన్నారు. అనర్హులు పింఛన్లు పొందుతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం వారికి నోటీసులు ఇచ్చిందని, నోటీసులు అందుకున్న వారికి కూడా సెప్టెంబర్ నెలలో పెన్షన్లను రద్దు చేయలేదని వారందరికీ ఇచ్చిందని సర్పంచ్ లక్ష్మణ్ తెలిపారు. ఈ నెలలో వారి అర్హతను నిరూపించుకుంటే సరిపోతుందని ఎవరి పెన్షన్ రద్దు చేయబోదని పునరుద్ఘాటించారు. అలాగే దారెల పంచాయతీలో టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ విధానం మొదలు పెట్టింది ఎన్టీఆర్ ప్రభుత్వమని, నేడు కూటమి ప్రభుత్వంలోను పించను దారులు ఆనందంగా ఉన్నారని పాండురంగ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్నిబాబు, మండల ఉపకార్యదర్శి బి రామారావు, జనసేన ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్, నాయకులు సూర్యనారాయణ జే గంగాధర్, రామారావు, బలరాం, పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జనసేనాని జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 1) :**జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నర్సీపట్నం మండల పరిషత్ హైస్కూల్ (తురకబడి)లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను జనసేన ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశాం. అందులో భాగంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేపట్టాం. రేపు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ స్వప్న, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ నాగమణి, జనసేన నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.